# నిర్గమ కాండము 25వ అధ్యాయము

## గుడారము దాని ఉపకరణములు

1 యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 – నాకు ప్రతిష్ఠార్పణ తీసికొని రండని ఇశ్రాయేలీయులతో చెప్పుము.
మనఃపూర్వకముగా అర్పించు ప్రతి మనుష్యుని యొద్ద దాని తీసికొనవలెను. 3 మీరు వారి యొద్ద తీసికొనవలసిన అర్పణలేవనగా
బంగారు, వెండి, ఇత్తడి, 4 నీలధూమ్ర రక్తవర్ణములు, సన్నపునార, మేకవెండ్రుకలు, 5 ఎరుపురంగు వేసిన పొట్టేళ్లతోళ్లు, సముద్ర
వత్సల తోళ్లు, తుమ్మకఱ్ఱలు, 6 ప్రదీపమునకు తైలము, అభిషేక తైలమునకును పరిమళ ద్రవ్యముల ధూపమునకు సుగంధ
సంభారములు, 7 లేతపచ్చలు, ఏఫోదుకును పతకమునకును చెక్కు రత్నములు అనునవే. 8 నేను వారిలో నివసించునట్లు వారు నాకు
పరిశుద్ధస్థలమును నిర్మింపవలెను. 9 నేను నీకు కను పరచువిధముగా మందిరము యొక్క ఆ రూపమును దాని ఉపకరణములన్నిటి
రూపమును నిర్మింపవలెను.

**Exodus 25;*****What the Israelites were to offer for making the tabernacle.*** 25:1 And the LORD spake unto Moses, saying, 25:2 Speak unto the children of Israel, that they bring me an offering: of every man that giveth it willingly with his heart ye shall take my offering. 25:3 And this *is* the offering which ye shall take of them; gold, and silver, and brass, 25:4 And blue, and purple, and scarlet, and fine linen, and goats *hair,* 25:5 And rams' skins dyed red, and badgers' skins, and shittim wood, 25:6 Oil for the light, spices for anointing oil, and for sweet incense, 25:7 Onyx stones, and stones to be set in the ephod, and in the breastplate. 25:8 And let them make me a sanctuary; that I may dwell among them. 25:9 According to all that I shew thee, *after* the pattern of the tabernacle, and the pattern of all the instruments thereof, even so shall ye make *it.*

## పరిశుద్ధస్థలము

10 వారు తుమ్మకఱ్ఱతో నొక మందసమును చేయవలెను. దాని పొడుగు రెండుమూరలునర, దాని వెడల్పు మూరెడునర,
దానియెత్తు మూరెడునర, 11 దానిమీద మేలిమి బంగారురేకు పొదిగింపవలెను; లోపలను వెలుపలను దానికి పొదిగింపవలెను; దాని
మీద బంగారు జవను చుట్టు కట్టవలెను. 12 దానికి నాలుగు బంగారు ఉంగరములను పోతపోసి, ఒక ప్రక్కను రెండు ఉంగరములు
ఎదుటి ప్రక్కను రెండు ఉంగరములు ఉండునట్లు దాని నాలుగు కాళ్లకు వాటిని వేయవలెను 13 తుమ్మకఱ్ఱతో మోతకఱ్ఱలను చేసి
వాటికి బంగారు రేకులను పొదిగించి 14 వాటితో ఆ మందసమును మోయుటకు ఆ ప్రక్కల మీది ఉంగరములలో ఆ మోతకఱ్ఱలను
దూర్చవలెను. 15 ఆ మోత కఱ్ఱలు ఆ మందసపు ఉంగరములలోనే ఉండవలెను. వాటిని దానియొద్దనుండి తీయకూడదు; 16 ఆ
మందసములో నేను నీకిచ్చు శాసనముల నుంచవలెను. 17 మరియు నీవు మేలిమి బంగారుతో కరుణాపీఠమును చేయవలెను. దాని
పొడుగు రెండు మూరలునర దాని వెడల్పు మూరెడునర. 18 మరియు రెండు బంగారు కెరూబులను చేయవలెను.కరుణాపీఠము యొక్క
రెండు కొనలను నకిషిపనిగా చేయవలెను. 19 ఈ కొనను ఒక కెరూబును, ఆ కొనను ఒక కెరూబును చేయవలెను. కరుణాపీఠమును
దాని రెండుకొనల మీద కెరూబులను దానితో ఏకాండముగా చేయవలెను. 20ఆ కెరూబులు పైకి విప్పిన రెక్కలుగలవై కరుణాపీఠమును
తమ రెక్కలతో కప్పుచుండగా వాటి ముఖములు ఒండొంటికి ఎదురుగా నుండవలెను. ఆ కెరూబుల ముఖములు కరుణా పీఠముతట్టు
నుండవలెను. నీవు ఆ కరుణా పీఠమును ఎత్తి ఆ మందసము మీద నుంచవలెను. 21 నేను నీకిచ్చు శాసనములను ఆ మందసములో
నుంచవలెను. 22 అక్కడే నేను నిన్ను కలిసికొని కరుణా పీఠము మీద నుండియు, శాసనములుగల మందసము మీద నుండు రెండు
కెరూబుల మధ్యనుండియు, నేను ఇశ్రాయేలీయుల నిమిత్తము మీ కాజ్ఞాపించు సమస్తమును నీకు తెలియచెప్పెదను.

***The ark.*** 25:10 And they shall make an ark *of* shittim wood: two cubits and a half *shall be* the length thereof, and a cubit and a half the breadth thereof, and a cubit and a half the height thereof. 25:11 And thou shalt overlay it with pure gold, within and without shalt thou overlay it, and shalt make upon it a crown of gold round about. 25:12 And thou shalt cast four rings of gold for it, and put *them* in the four corners thereof; and two rings *shall be* in the one side of it, and two rings in the other side of it. 25:13 And thou shalt make staves *of* shittim wood, and overlay them with gold. 25:14 And thou shalt put the staves into the rings by the sides of the ark, that the ark may be borne with them. 25:15 The staves shall be in the rings of the ark: they shall not be taken from it. 25:16 And thou shalt put into the ark the testimony which I shall give thee. 25:17 And thou shalt make a mercy seat *of* pure gold: two cubits and a half *shall be* the length thereof, and a cubit and a half the breadth thereof. 25:18 And thou shalt make two cherubims *of* gold, *of* beaten work shalt thou make them, in the two ends of the mercy seat. 25:19 And make one cherub on the one end, and the other cherub on the other end: *even* of the mercy seat shall ye make the cherubims on the two ends thereof. 25:20 And the cherubim shall stretch forth *their* wings on high, covering the mercy seat with their wings, and their faces *shall look* one to another; toward the mercy seat shall the faces of the cherubims be. 25:21 And thou shalt put the mercy seat above upon the ark; and in the ark thou shalt put the testimony that I shall give thee. 25:22 And there I will meet with thee, and I will commune with thee from above the mercy seat, from between the two cherubims which *are* upon the ark of the testimony, of all

*things* which I will give thee in commandment unto the children of Israel.

## తుమ్మకఱ్ఱతో బల్ల

23 మరియు నీవు తుమ్మకఱ్ఱతో నొక బల్ల చేయవలెను. దాని పొడుగు రెండు మూరలు దాని వెడల్పు ఒక మూర దాని యెత్తు మూరెడునర. 24 మేలిమి బంగారు రేకును దానికి పొదిగించి దానికి చుట్టు బంగారు జవను చేయింప వలెను. 25 దానికి చుట్టు బెత్తెడు బద్దెచేసి దాని బద్దెపైని చుట్టును బంగారు జవ చేయవలెను. 26 దానికి నాలుగు బంగారు ఉంగరములను చేసి దాని నాలుగు కాళ్లకుండు నాలుగు మూలలలో ఆ ఉంగరములను తగిలింపవలెను 27 బల్ల మోయుటకు మోతకఱ్ఱలు ఉంగరములును బద్దెకు సమీపముగా నుండవలెను. 28 ఆ మోత కఱ్ఱలు తుమ్మకఱ్ఱతో చేసి వాటిమీద బంగారురేకు పొదిగింపవలెను; వాటితో బల్లమోయ బడును. 29 మరియు నీవు దాని పళ్లెములను ధూపార్తులను గిన్నెలను పానీయార్పణమునకు పాత్రలను దానికి చేయవలెను; మేలిమి బంగారుతో వాటిని చేయవలెను. 30 నిత్యమును నా సన్నిధిని సన్నిధి రొట్టెలను ఈ బల్లమీద ఉంచవలెను.

***The table, with its furniture.*** 25:23 Thou shalt also make a table *of* shittim wood: two cubits *shall be* the length thereof, and a cubit the breadth thereof, and a cubit and a half the height thereof. 25:24 And thou shalt overlay it with pure gold, and make thereto a crown of gold round about. 25:25 And thou shalt make unto it a border of an hand breadth round about, and thou shalt make a golden crown to the border thereof round about. 25:26 And thou shalt make for it four rings of gold, and put the rings in the four corners that *are* on the four feet thereof. 25:27 Over against the border shall the rings be for places of the staves to bear the table. 25:28 And thou shalt make the staves *of* shittim wood, and overlay them with gold, that the table may be borne with them. 25:29 And thou shalt make the dishes thereof, and spoons thereof, and covers thereof, and bowls thereof, to cover withal: *of* pure gold shalt thou make them. 25:30 And thou shalt set upon the table shewbread before me alway.

## బంగారు దీపవృక్షము

31 మరియు నీవు మేలిమి బంగారుతో దీపవృక్షమును చేయవలెను, నకిషిపనిగా ఈ దీపవృక్షము చేయవలెను. దాని ప్రకాండమును దాని శాఖలను నకిషి పనిగా చేయవలెను; దాని కలశములు దాని మొగ్గలు దాని పువ్వులు దానితో ఏకాండమై యుండ వలెను. 32 దీపవృక్షము యొక్క ఒక ప్రక్కనుండి మూడు కొమ్మలు, అనగా దాని ప్రక్కలనుండి ఆరుకొమ్మలు నిగుడవలెను. 33 ఒక కొమ్మలో మొగ్గపువ్వు గలబాదము రూపమైన మూడుకలశములు, రెండవకొమ్మలో మొగ్గపువ్వుగలబాదము రూపమైన మూడుకలశములు; అట్లు దీపవృక్షమునుండి బయలుదేరు కొమ్మలలో నుండవలెను. 34 మరియు దీపవృక్ష ప్రకాండములో బాదము రూపమైన నాలుగు కలశములును వాటి మొగ్గలను వాటి పువ్వులును ఉండవలెను, 35 దీపవృక్ష ప్రకాండమునుండి నిగుడు ఆరుకొమ్మలకు దాని రెండేసి కొమ్మలక్రింద ఏకాండమైన ఒక్కొక్క మొగ్గచొప్పున ఉండవలెను. 36 వాటి మొగ్గలు వాటి కొమ్మలు దానితో ఏకాండమగును; అదంతయు మేలిమి బంగారుతో చేయ బడిన ఏకాండమైన నకిషిపనిగా ఉండవలెను. 37 నీవు దానికి ఏడు దీపములను చేయవలెను. దానియెదుట వెలుగిచ్చునట్లు దాని దీపములను వెలిగింపవలెను. 38 దాని కత్తెర దాని కత్తెరచిప్పయు మేలిమిబంగారుతో చేయవలెను. 39 ఆ ఉపకరణములన్ని నలుబది వీసెల మేలిమి బంగారుతో చేయవలెను. 40 కొండమీద నీకు కనుపరచబడిన వాటి రూపము చొప్పున వాటిని చేయుటకు జాగ్రత్తపడుము.

***The candlestick.*** 25:31 And thou shalt make a candlestick *of* pure gold: *of* beaten work shall the candlestick be made: his shaft, and his branches, his bowls, his knops, and his flowers, shall be of the same. 25:32 And six branches shall come out of the sides of it; three branches of the candlestick out of the one side, and three branches of the candlestick out of the other side: 25:33 Three bowls made like unto almonds, *with* a knop and a flower in one branch; and three bowls made like almonds in the other branch, *with* a knop and a flower: so in the six branches that come out of the candlestick. 25:34 And in the candlestick *shall be* four bowls made like unto almonds, *with* their knops and their flowers. 25:35 And *there shall be* a knop under two branches of the same, and a knop under two branches of the same, and a knop under two branches of the same, according to the six branches that proceed out of the candlestick. 25:36 Their knops and their branches shall be of the same: all it *shall be* one beaten work *of* pure gold. 25:37 And thou shalt make the seven lamps thereof: and they shall light the lamps thereof, that they may give light over against it. 25:38 And the tongs thereof, and the snuffdishes thereof, *shall be of* pure gold. 25:39 *Of* a talent of pure gold shall he make it, with all these vessels. 25:40 And look that thou make *them* after their pattern, which was shewed thee in the mount.